# ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము

## 2018-19 డిప్లొమా కోర్సుల ప్రవేశము

| 2018-19 డిప్లొమా కోర్సులకు ఆన్‌లైన్ ధరఖాస్తు చేయువారికి సూచనలు | |
|---|---|
| 1. | ఆన్‌లైన్ ధరఖాస్తు మాత్రమే అంగీకరించబడుతుంది మరి ఏ ఇతర ఫార్మాట్లలో ధరఖాస్తు పత్రములు ఆమోదింపబడవు మరియు అటువంటి ధరఖాస్తులు తిరస్కరించబడును. పోస్ట్ ద్వారా కాని కొరియర్ ద్వారా కాని మరియు వ్యక్తిగతంగా కాని ధరఖాస్తులు స్వీకరించబడవు. |
| 2. | అభ్యర్థి క్రోమ్ లేదా ఫైర్ ఫాక్స్ (chrome/fire fox)బ్రౌజర్స్‌ను మాత్రమే ఆన్‌లైన్ ధరఖాస్తు పత్రమును పూరించుటకు ఉపయోగించాలి. |
| 3. | అభ్యర్థి మొదటగా www.angrau.ac.inవెబ్‌సైట్‌కు వెళ్ళి వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ (One Time Registration)పేజి పూర్తిచేయాలి. **అభ్యర్థులు వారి వ్యక్తిగత మొబైల్ నంబరు లేక తల్లిదండ్రుల మొబైల్ నంబర్‌లను మాత్రమే ధరఖాస్తులో పొందుపరచాలి కానీ ఇతరుల మొబైల్ నంబర్‌లను ఇవ్వకూడదు.** |
| 4. | అభ్యర్థి సూచనలను, అర్హత ప్రమాణాలను పూర్తిగా చదివి అర్థం చేసుకున్న తరువాత (click here to download)ఆన్‌లైన్‌లో ధరఖాస్తు పత్రమును పూరించాలి. ముందుగా సూచనల పత్రమును ప్రింట్ తీసుకొని చదివినట్లయితే సూచనలకనుగుణంగా దరఖాస్తు పత్రమును పూరించవచ్చును. |
| 5. | ముఖ్యమైన తేదీలు |
| | ఎ. ఆన్‌లైన్ ద్వార ధరఖాస్తు చేసుకొనుటకు ప్రారంభ తేది: 02-06-2018, 10:00 A.M<br>బి. ఆన్‌లైన్ ద్వార ధరఖాస్తు చేసుకొనుటకు ముగింపు తేది: 21-06-2018, 11:59 P.M |
| 6. | ఒక పేజీ నుంచి మరొక పేజీకి వెళ్ళుటకు ఆన్‌లైన్‌లో ఇచ్చిన లింక్స్‌ను మరియు బటన్స్‌ను ఉపయోగించుకోవాలి |
| 7. | అడ్మిషన్ జరుగు సమయంలో, అడ్మిషన్ ప్రక్రియలో ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి అమలు చేయబడుతాయని అభ్యర్థి గమనించాలి. |
| 8. | అభ్యర్థులు అన్ని వివరాలను సమకూర్చుకున్న తరువాత మాత్రమే ధరఖాస్తును పూరించాలి. ఆన్‌లైన్ ధరఖాస్తును పూరించిన తరువాత డ్రాఫ్ట్ పత్రమును సేవ్ చేసుకొని అడ్మిషన్ పూర్తి అయ్యేవరకు ఉంచుకోవాలి. |
| 9. | అభ్యర్థి తన అర్హతలన్నింటిని నిర్ధారించుకున్న తరువాత మాత్రమే ఆన్‌లైన్‌లో ధరఖాస్తు పత్రమును సమర్పించవలెను. ఇది అభ్యర్థి యొక్క బాధ్యత. |
| 10. | ఆన్‌లైన్ ధరఖాస్తును పూర్తిచేసిన తర్వాత (ధరఖాస్తు రుసుము చెల్లించిన తర్వాత) అభ్యర్థులు ఒక ధరఖాస్తు సంఖ్యను పొందుతారు, ఈ సంఖ్య మిగిలిన దశలన్నింటికి మరియు భవిష్యత్తులో ప్రత్యుత్తరములకు ఉపయోగపడుతుంది. |
| 11. | ఆన్‌లైన్ ధరఖాస్తు పత్రము (ధరఖాస్తు రుసుము చెల్లించిన తర్వాత) ఒకసారి సమర్పించిన తరువాత ఏ విధమైన మార్పులు అంగీకరింపబడవు. |
| 12. | ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన Certificates మాత్రమే తనిఖీ (verification)సమయంలో పరిగణించబడును. ఎటువంటి అప్‌లోడ్ చేయని ఇతర పత్రములను పరిగణించబడవు. |
| 13. | అభ్యర్థి తన పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను (3.5 సెం.మీ X 4.5 సెం.మీ) స్కాన్ చేసుకొని JPEG/JPG ఫార్మాట్‌లలో ఉంచాలి. దీని సైజ్ 100 KBమించి ఉండకూడదు. |

| | |
|---|---|
| 14. | అప్‌లోడ్ చేయవలసిన ప్రతి పత్రాలను లేదా సర్టిఫికెట్స్‌ను తప్పనిసరిగా JPEG/JPG ఫార్మాట్‌లలో స్కాన్ చేసి ఉంచాలి. అప్‌లోడ్ చేయవలసిన ప్రతి పత్రములు/సర్టిఫికెట్స్ సైజు 100 KB మించి ఉండకూడదు. |
| | స్కాన్ చేసి అప్‌లోడ్ చేయవలసిన ధృవీకరణ పత్రములు |
| | ఎ. ఎస్.ఎస్.సి. లేదా తత్సమానమైన మార్కుల జాబితా |
| | బి. నాలుగవ తరగతి నుండి పదవ తరగతి వరకు Study మరియు Bonafide సర్టిఫికెట్స్ |
| | సి. బదిలీ సర్టిఫికెట్ (Transfer Certificate) |
| | డి. పాఠశాల గ్రామీణ ప్రాంతానికి (Non-Municipal Area Study certificate) చెందినదని ప్రధానోపాధ్యాయునితో (Head Master) ధృవీకరణ పత్రము (Form - I) |
| | ఇ. కుల ధృవీకరణ పత్రము (బి.సి./ఎస్.సి/ఎస్.టి. లు ఐతే) |
| | ఎఫ్. స్వాభావికమైన అంగవైకల్యము (PH) కలవారైతే ఆ ధృవీకరణ పత్రము (Physically Challenged) |
| | జి. ఎన్.సి.సి. ధృవీకరణ పత్రము (NCC Certificate) |
| | హెచ్. క్రీడ మరియు ఆటలలో (రాష్ట్ర / జాతీయ / అంతర్జాతీయ స్థాయిలో) ధృవీకరించిన పత్రము (Sports and Games Certificates) |
| | ఐ. చిల్డ్రన్ ఆఫ్ ఆర్మ్‌డ్ పర్సనల్ (CAP) కలవారైతే ఆ ధృవీకరణ పత్రము |
| | జె. ఆదాయ ధృవీకరణ పత్రము |
| 15. | తెల్ల కాగితాలను, నకిలీ మరియు తప్పుడు పత్రాలను అప్‌లోడ్ చేసినచో అటువంటి ధరఖాస్తులను తిరస్కరించబడును. |
| 16. | ధరఖాస్తు చేయుటకు చెల్లించవలసిన రుసుము:<br>ఓ.సి మరియు బి.సి. కులాలకు చెందిన అభ్యర్థులు రూ. 500/-లను, యస్.సి./యస్.టి. కులాలకు మరియు పి. హెచ్. చెందినవారు రూ. 250/- లను చెల్లించవలసి ఉంటుంది. అభ్యర్థి క్రెడిట్‌కార్డు / డెబిట్ కార్డు / నెట్ బ్యాంకింగ్ మొదలగు వాటిలో ఏదైనా ఒకటి ఎన్నుకొని ఆప్షన్ ద్వారా ఆన్‌లైన్ సూచనలను పూర్తిచేస్తూ ధరఖాస్తు రుసుము చెల్లించవచ్చు. |
| 17. | అభ్యర్థి ఒకసారి ధరఖాస్తుకు చెల్లించిన రుసుము ఎట్టి పరిస్థితులలో తిరిగి ఇవ్వబడదు. |
| 18. | ధరఖాస్తుకై నిర్ణీత ఫీజ్ చెల్లించి, విజయవంతంగా ఆన్‌లైన్ ధరఖాస్తును సమర్పించిన తరువాత అన్ని పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవాలి. (PDF ఫార్మాట్‌లో సమర్పించిన పత్రములు మరియు ధరఖాస్తు పత్రము). కౌన్సిలింగ్‌కు హాజరయ్యేటప్పుడు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తోపాటు డౌన్‌లోడ్ చేసిన ధరఖాస్తును కూడా తీసుకొని రావాలి. |
| 19. | ఆన్‌లైన్‌లో ధరఖాస్తు పత్రము సమర్పించినంత మాత్రాన సీట్లు పొందినట్లుగా భావించరాదు. |
| 20. | ఏ అభ్యర్థి అయినా ఉద్దేశపూర్వకంగా ఎటువంటి తప్పుడు సమాచారాలను ఇచ్చినట్లు లేదా తప్పుడు డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేసినట్లు కనుగొనబడితే వారి ధరఖాస్తు పత్రములు తిరస్కరించబడును. |

| | |
|---|---|
| 21. | అభ్యర్థి తన ధరఖాస్తు పత్రములలో ఏ ఏ విషయములైతే తెలుపుతారో ఆ సమాచారం మాత్రమే కంప్యూటర్‌లో పొందుపరచబడతాయి. అందుకని అభ్యర్థులు ధరఖాస్తు పత్రమును సమర్పించేటప్పుడు, అప్‌లోడ్ చేసేటప్పుడు జాగ్రత్త వహించాలి. |
| 22. | అభ్యర్థి అప్‌లోడ్ చేసిన సర్టిఫికెట్స్ యొక్క ఒరిజినల్ కాపీలను తప్పక అడ్మిషన్ సమయంలో / కౌన్సిలింగ్ సమయంలో తనతో తీసుకొనిరావలెను. |
| 23. | **ఆన్‌లైన్‌లో ధరఖాస్తు సమర్పించిన తరువాత, పోస్ట్ ద్వారా కానీ, కొరియర్ ద్వారా కానీ మళ్ళీ విశ్వవిద్యాలయమునకు పంపించవలసిన అవసరము లేదు.** |
| 24. | ధరఖాస్తును అప్‌లోడ్ చేసుకున్న తరువాత ఎటువంటి ప్రత్యుత్తరాలకు అవకాశము లేదు. అందుచే అభ్యర్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. |
| 25. | **అడ్మిషన్ మరియు కౌన్సిలింగ్‌లకు సంభంధించిన సమాచారము కొరకు ఎప్పటికప్పుడు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ (www.angrau.ac.in)చూడాలి.** |
| 26. | హెల్ప్ డెస్క్ నెం:<br>కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ : 7893520988<br>ప్రొఫెసర్ (పాలిటెక్నిక్) : 9000527524<br>అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ : 9951663399<br>అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ : 7095878978<br>**అన్ని పని రోజులలో సమయం: 10:00 A.M to 5:00 P.M.** |